Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 42 | హైదరాబాద్ | 03 ఆదివారం నవంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-

### ప్రజాపాలన అంటే ప్రతిపక్షం
# గొంతు నొక్కడమా?
## ప్రశ్నిస్తే కేసులు పెటట్ఇ బెదిరిస్తారా

**శ్రీనివాస్ గౌడ్ తదితరులపై కేసులు దారుణం**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు**



**హైదరాబాద్,నవంబర్2(తెలంగాణవీణ):**

ప్రజాపాలన అంటే ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా అని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

వివరాలు 2లో

### 25నుంచి పార్లమెంట్
# సమావేశాలు
### కీలక బిల్లులకు ఆమోదించే అవకాశం

**న్యూఢిల్లీ,నవంబర్2(తెలంగాణవీణ)**

పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై ఈ శీతాకాల సమావేశాల్లో కీలకంగా చర్చించనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024కు కూడా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన, వక్ఫ్ సవరణ బిల్లు.. ప్రధానంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ రెండు అంశాల చుట్టూనే వాడీవేడిగా సాగనున్నాయి. 'వన్ నేషన్ -వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

వివరాలు 2లో





# ఎక్స్ ఉద్యోగులకు ఎలాన్ మస్క్ షాక్

**న్యూఢిల్లీ, నవంబర్ 2 (తెలంగాణవీణ):**

ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం సంకేతాల నేపథ్యంలో దాదాపు అన్ని సంస్థలు తమ ఉద్యోగుల్ని ఎడాపెడా పీకేసిన విషయం తెలిసిందే. చిన్నా, పెద్ద కంపెనీలన్న తేడా లేకుండా అన్ని సంస్థలూ ఉగ్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి.

వివరాలు 2లో

### తెల్లారితే బూట్ల చప్పళ్లతో తెల్లారుతున్న
# తెలంగాణ
## అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర
## ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,నవంబర్2(తెలంగాణవీణ):**

కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారంరం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపద లోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశు సంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో క్లళెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉత్తర సెర్బియాలో ఘోర ప్రమాదం
### రైల్వే స్టేషన్ పైకప్పు కూలి 14 మంది మృతి

**న్యూఢిల్లీ,నవంబర్2(తెలంగాణవీణ:**

ఉత్తర సెర్బియాలో ఘోర ప్రమాదం జరిగింది. రైల్వే స్టేషన్ పైకప్పు కుప్పకూలిపోవడంతో 14 మంది మృతి చెందారు. శుక్రవారం నోవి సాడ్ రైల్వే స్టేషన్ కాంక్రీట్ పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో ఒక చిన్నారి, ఓ విదేశీయుడు సహా కనీసం 14 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. పలువురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది హుటాహుటినా సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో చాలా మంది శిథిలాల కింద చిక్కుకున్నారని.. వారిని రక్షించేందుకు రెస్క్యూ టీమ్ శ్రమిస్తున్నారని అధికారులు చెప్పారు. బయటకు తీసుకొచ్చిన పలువు క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనాస్థలంలో 80 మంది రెస్క్యూ వర్కర్లు శిథిలాలను తొలగిస్తున్నారని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని మంత్రి ఐవికా డాసిక్ వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం అడుగులు వేస్తున్నాం
## ప్రచారం కోసమే తెలంగాణ సిఎం మార్పు
## సంక్రాంతి ముందు సర్వం ఎన్నికల నిర్వహణ
## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టీకరణ



02

### బిఆర్ఎస్ దుషపరిపాలనకు చరమగీతం పాడాం
## 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను
# నెరవేర్చాం



- బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు..మా రాష్ట్రంలో వెలుగులు
- 11 నెలల్లోనే సంక్షమం, అభివృద్ధి పరుగులు
- 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు
- పేదలకు ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచాం
- ప్రధాని మోడీ విమర్శలకు ఎక్స్ వేదికగా రేవంత్ ఘాటు సమాధానం

02

**హైదరాబాద్,నవంబర్2(తెలంగాణవీణ):**

కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను.

# తారాస్థాయికి అమెరికా అధ్యక్ష ఎన్నికలు

**వాషింగ్టన్,నవంబర్2(తెలంగాణవీణ):**

అమెరికా అధ్యక్ష ఎన్నికలు తారాస్తాయికి చేరుకున్నాయి. మరి కొద్ది ఇరోజుల్లో ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో ప్రధాన అభ్యర్థులు ట్రంప్, కమలా హారిస్ ప్రచారం ఉధృతం చేశారు. తాజాగా దేశ ఆర్థిక విధానాలపై ప్రకటనలు చేస్తున్నారు. విదేవాంగ విధానంపైనా మాట్లాడు తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తాను విజయం సాధించి అధికారంలోకి వస్తే దేశంలో సరికొత్త ఆర్థిక అద్భుతాన్ని సృష్టిస్తానని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మిచిగాన్‌లోని డెట్రాయిట్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ఆయన మాట్లాడుతూ డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ ఆర్థిక విధానాల్లో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఆమె విఫల ఆర్థిక అజెండా కారణంగా ఇటీవలే ప్రైవేటురంగంలో 30 వేల ఉద్యోగాలు తుడిచిపెట్టుకుపోయాయన్నారు. తయారీరంగంలోనూ దాదాపు 50వేల ఉద్యోగాలు కోల్పోయామని పేర్కొన్నారు. హారిస్ అధికారంలోకి వస్తే ఆర్థికవ్యవస్థ విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 'హారిస్ విధానాలు దేశాన్ని నాశనం చేసేలా ఉన్నాయి. వాటివల్ల అమెరికన్ కార్మికులు మునిగిపోతున్నారు. ఆమె ఒక రాడికల్ లెఫ్ట్ మార్క్సిస్ట్, ఎఅఇని రద్దు చేస్తానని, మీ తుపాకులు జప్తు చేస్తానని ప్రతిజ్ఞ చేసింది. కాని నేను మాత్రం దేశంలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని అంతం చేస్తానని, పన్నులు తగ్గిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వేలకొద్దీ కర్మాగారాలను అభివృద్ధి చేస్తాను. నా పాలనలో హింసాత్మక నేరాలు జరగకుండా అణచివేస్తాను' అని పేర్కొన్నారు. దేశ సమస్యలే కాకుండా ప్రపంచదేశాల పరిస్థితులను నిరంతరం గమనిస్తుంటానని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నివారించడానికి, రష్యా- ఉక్రెయిన్‌కు మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నిస్తానన్నారు. మూడో ప్రపంచయుద్ధం రాకుండా నిరోధిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా సైన్యాన్ని బలోపేతం చేయడానికి, ఆధునికీకరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్షిపణి రక్షణ కవచాన్ని నిర్మిస్తామన్నారు. పిల్లలు, యువతకు దేశాన్ని, మన చరిత్రను, జెండాను గౌరవించడం నేర్పిస్తానన్నారు. జెండాను అగౌరవపరిచినవారికి ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తానని పేర్కొన్నారు. దేశ పౌరుల మతపరమైన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరిస్తానన్నారు. దేశ సరిహద్దులను కాపాడుకుంటూ అక్రమ వలసలను నివారిస్తామని ట్రంప్ అన్నారు. ఇకపోతే ట్రంప్ విధానాలను కమలా ఎండగుడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ప్రజల్లో విద్వేషాలు రేకెత్తిస్తున్నారని డెమొక్రాటిక్ అభ్యర్థి కమలాహారిస్ అన్నారు. అమెరికాకు ట్రంప్ కంటే మెరుగైన అధ్యక్షుడు అవసరమని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇక్కడి ప్రజల పాత్ర, బాధ్యతలను అర్థం చేసుకొనే వ్యక్తి వారికి కావాలని, ప్రపంచానికే ఆదర్శంగా కనిపించే నాయకుడు అమెరికా అధ్యక్షుడిగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. కానీ ట్రంప్ అమెరికన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాకుండా తన రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారం తీర్చుకోవడంపై దృష్టిపెడతారని హారిస్ అన్నారు.

# కాంగ్రెస్‌తో జతకట్టడం బాలాసాహెబ్ ఆశయాలకు వ్యతిరేకం

## అందుకే బిజెపితో కలసి ప్రయాణిస్తున్నాం

## ఉద్ధవ్ తీరుపై మండిపడ్డ ఏక్‌నాథ్ షిండే

**ముంబయి,నవంబర్2(తెలంగాణవీణ:**

మహారాష్ట్రలో ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈక్రమంలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రేపై తీవ్ర విమర్శలు చేశారు. 'నేను మహావికాస్ అఘాడి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండేవాణ్ణి. ఆ ప్రభుత్వం బాలాసాహెబ్ ఠాక్రే ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తుంది. శివసేన, భాజపాలు సరైన మార్గంలోనే వెళుతున్నాయి. ఉద్ధవ్ ఠాక్రే ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారు. ఇది బాలాసాహెబ్ ఎప్పుడూ కోరుకోలేదు. శివసేన కార్యకర్తలుగా పార్టీ క్రమశిక్షణను అనుసరిస్తూ.. మార్పు అవసరమని గ్రహించాం. అందులోభాగంగానే భాజపాతో పొత్తు పెట్టుకున్నాం. సీఎంగా ప్రజలకు సేవ చేయడం అంటే ఆఫీసులో ఉండి, ఫేస్‌బుక్ లైవ్‌లో ప్రభుత్వాన్ని నడపడం కాదు. ప్రజల మధ్యలో ఉండి పాలన చేయాలని ఉద్ధవ్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్యకు సంబంధించిన నిందితులను వదిలిపెట్టేది లేదని ఏక్‌నాథ్ శిందే పేర్కొన్నారు. 'శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఈ ఘటన చాలా దురదృష్టకరం. ఈ హత్యకు సంబంధించిన పలువురు నిందితులు ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. ఇందులో భాగస్వాములైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది' అని తెలిపారు. ఇక, మొత్తం 288 స్థానాలకు ఈనెల 20న మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 23న ఓట్ల లెక్కింపు జరగనుంది.

మొదటిపేజీ తరువాయి

# ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

**హైదరాబాద్,నవంబర్2(తెలంగాణవీణ):**

ప్రజాపాలన అంటే ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా అని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. తమ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇండ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై తన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో 60, 70 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్టు తెలిసిందని ఏ ఒక్కరూ భయపడవద్దని మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. వరద భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్లు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే సీఐ లేరంటే కింద కూర్చున్నాం.. దానికి కూడా కేసు నమోదు చేసారా అంటూ ప్రశ్నించారు. కూలగొట్టిన దివ్యాంగుల ఇండ్లను కట్టివ్వమని కోరినం అదికూడా తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పన్నపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేశాం, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్ద దవాఖాన నిర్మాణం చేశాం. వీటిపై అసత్య ప్రచారాలతో ఎన్నికల్లో ఓడించారు. ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదల పక్షాన అడుగుతున్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు. ఇప్పుడు మీరు పెట్టే కేసులకు బెదిరిపోతామా.. మీ బండారాన్ని బయటపెట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు, పోలీసులు కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

మొదటిపేజీ తరువాయి

## 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను

# నెరవేర్చాం

డిసెంబర్ 7 న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్‌లు జరిగాయి. 42,90,246 మంది లబ్ధిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, జఎ స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్‌ను సెట్ చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం' అని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు.ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

# ఎక్స్ ఉద్యోగులకు ఎలాన్ మస్క్ షాక్

**న్యూఢిల్లీ, నవంబర్ 2 (తెలంగాణవీణ):**

ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం సంకేతాల నేపథ్యంలో దాదాపు అన్ని సంస్థలు తమ ఉద్యోగుల్ని ఎడాపెడా పీకేసిన విషయం తెలిసిందే. చిన్నా, పెద్ద కంపెనీలన్న తేడా లేకుండా అన్ని సంస్థలూ ఉగ్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆధీనంలోని మైక్రోబ్లాగింగ్ సైట్ ఎక్స్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. నవంబర్ 5న జరగున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రమోట్ చేయడంలో బిజీగాఉన్న మస్క్.. తన ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో ఉద్యోగులకు ఉద్వాసన పలికినట్లు తెలిసింది. తాజా రౌండ్‌లో ఎక్స్‌లోని ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులను తొలగించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అయితే ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తున్నది ఇంకా స్పష్టత రాలేదని సదరు నివేదిక తెలిపింది. రెండు నెలల క్రితం కంపెనీకి సంబంధించిన విషయాలపై ఉద్యోగులకు ఓ పేజీ నివేదిక ఇవ్వాలని ఎక్స్ కోరింది. దాని ఆధారంగా ఉద్వాసన పలికినట్లు సదరు నివేదిక పేర్కొంది. ఉద్యోగులకు మెయిల్స్ ద్వారా లేఆఫ్స్ సమాచారం అందించినట్లు తెలిసింది. అయితే, ఈ తాజా లేఆఫ్స్‌పై ఎక్స్ బహిరంగంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు.



మొదటిపేజీ తరువాయి

## 25నుంచి పార్లమెంట్

# సమావేశాలు

జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం 18 రాజ్యాంగ సవరణలను ఈ హైలెవల్ కమిటీ సిఫార్సు చేసింది. కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకుంటామని 15 విపక్ష పార్టీలు ఇప్పటికే హెచ్చరించాయి.దేశంలోని ఓటర్లు అందరూ లోక్ సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకేసారి ఓటు హక్కును వినియోగించు కోవడం. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఒకే సమయంలో కాకపోయినా... ఒకే ఏడాదిలో ప్రజలు ఓటేస్తారు.

# ఇంపోర్టెడ్ మాల్ వ్యాఖ్యలను సమర్థించిన సంజయ్‌రౌత్

**ముంబై, నవంబర్ 2 (తెలంగాణవీణ):**

ఉద్దవ్ ఠాక్రేకు చెందిన శివసేన పార్టీ ఎంపీ అరవింద్ సావంత్.. షిండే వర్గానికి చెందిన శివసేన నేత షైనా ఎన్‌సీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆమె ఇంపోర్టెడ్ మాల్ అంటూ ఆయన విమర్శించారు. ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యలను శివసేన నేత సంజయ్ రౌత్ సమర్థించారు. తమ పార్టీ ఎంపీని ఆయన డిఫెండ్ చేసుకున్నారు. తమ నేత ఎవరినీ అవమానించలేదని, అరవింద్ సావంత్ తమ సీనియర్ ఎంపీ అని, ముంబాదేవి స్థానానికి చెందిన బీజేపీ నేత షైనా ఎన్సీ బయటి వ్యక్తి అని, ఆమె ముమ్మాటికీ ఇంపోర్టెడ్ మాల్ అని రౌత్ అన్నారు. ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యల్లో.. మహిళలను అవమానించినట్లు లేదని ఆయన అన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ గురించి మీరెటువంటి వ్యాఖ్యలు చేశారో గుర్తు లేదా అని రౌత్ విమర్శించారు. బయిటి వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేస్తే, వాళ్లు బయటి నుంచి వచ్చారనే చెబుతామన్నారు. దీంట్లో పెద్ద రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదన్నారు. ఎంపీ అరవింద్ సావంత్ చేసిన వ్యాఖ్యలను షైనా ఎన్సీ ఖండించారు. మాల్‌ను కాదు.. మహిళను అంటూ ఆమె పేర్కొన్నారు. సెక్షన్ 79, సెక్షన్ 356(2) కింద ముంబై పోలీసులు కేసు బుక్ చేశారు.




మొదటిపేజీ

# ఇందిరమ్మ ఇళ్ల కోసం అడుగులు వేస్తున్నాం

**హైదరాబాద్,నవంబర్ 2(తెలంగాణవీణ):**

తెలంగాణలో సీఎం మార్పుపై బిజెఎల్‌పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అటు కాంగ్రెస్, ఇటు మంత్రులు భగ్గుమన్నారు. ఈ ప్రచారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా స్పందించారు. శనివారం మీడియాతో మంత్రి మాట్లాడుతూ... కేవలం ప్రచారం కోసం ఇలాంటి వ్యాఖ్యాలు చేస్తున్నారని కొట్టి పారేశారు. సంక్రాంతి పండగ ముందు సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి త్వరగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇకపోతే తెలంగాణ సీఎం మార్పు ఉండదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని తెలిపారు. ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏమైనా చిన్న చిన్నవి ఉంటే అవి టీ కప్పులో తుఫాను మాత్రమే అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. మంత్రి ఇంకా మాట్లాడుతూ.. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తామన్నారు. గ్రామ సభలు పెట్టి ఇండ్లను మంజూరు చేస్తామని.. నాలుగు విడతల్లో 5 లక్షలు పేమెంట్ చేస్తామన్నారు. ఫౌండేషన్ లెవల్‌కు లక్ష, లెంటల్ లెవల్‌కు 1.25 లక్షలు, స్లాబ్ లెవల్‌కు 1.75 లక్షలు, పూర్తి అయ్యాక లక్ష చెల్లిస్తామన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం ఉంటుందన్నారు. సొంత స్థలంలో ఇండ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసి నిర్మాణం మొదలు పెట్టిన ఇండ్లకు కూడా సహాయం చేస్తామన్నారు. ఈ నెల 20లోపు ఇందిరమ్మ కమిటీలు లబ్దిదారుల జాబితాను పంపిస్తాయన్నారు. నెలాఖరుకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి అవుతుందని వెల్లడించారు. ఆ వెంటనే ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఫ్రీ ఇసుక ఇచ్చే అవకాశాలు పరిశీలిస్తామన్నారు. కేంద్ర గృహ నిర్మాణ స్కీం అడాప్ట్ చేసుకుంటున్నామని.. పేద ప్రజలకు అన్యాయం జరగొద్దని కేంద్రం ఎన్ని కండిషన్‌లు పెట్టినా ఒప్పుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై కేంద్రం లోగో పెట్టుకోవడానికి కూడా ఒప్పుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలకు కేంద్ర మంత్రులను ఆహ్వానిస్తామన్నారు. రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులను కూడా ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ÷ూబోయే నాలుగేళ్లు 20 లక్షల ఇండ్ల నిర్మాణం టా÷-గ్గ్ం÷ట్ పెట్టుకున్నామని.. తల తాకట్టు పెట్టైనా పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మొదటి విడత ఇండ్లకు 26 వేల కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుందన్నారు. తెలంగాణ సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డిని వచ్చే ఏడాది మారుస్తారని, ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేదా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని సీఎం చేస్తారంటూ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నేత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యల్లో వాస్తవం లేదని కాంగ్రెస్ నేతలు ఖండిస్తున్నారు.

# యూనివర్సిటీలను బలోపేతం చేయండి

## స్వేచ్ఛగా పనిచేసి మంచి పేరు తీసుకురండి

### కొత్తగా నియమితులైన విసిలకు సిఎం రేవంత్ సూచన

**హైదరాబాద్,నవంబర్ 2(తెలంగాణవీణ):**



రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను సమూలంగా ప్రక్షాళన చేసి.. దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలని కొత్త వైఎస్‌ఛాన్సలర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా యూనివర్సిటీలను బలోపేతం చేసి, విద్యార్థుల్లో భరోసా కల్పించాల్సి ఉందన్నారు. యూనివర్సిటీలపై నమ్మకం పెంచాల్సిన తోణ బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఇలీవల ఆయా యూనివర్సిటీలకు కొత్తగా నియమితులైన ఉపకులపతులంతా కలసి హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొంతకాలంగా యూనివర్సిటీల పై నమ్మకం తగ్గుతోందని, మళ్లీ విశ్వాసం పెంచేలా పనిచేయాలన్నారు. వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలని ఉపకులపతులకు సీఎం సూచించారు. యూనివర్సిటీల్లో ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం కోసం అవసరమైతే కన్‌స్టలెన్సీలను నియమించుకొని నివేదిక తయారు చేసుకోవాలని అన్నారు. ఒత్తిళ్ల ప్రభావంతో వీసీలను నియమించలేదని.. ప్రతిభ, సామాజిక సమీకరణలనే పరిగణనలోకి తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వీసీలు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని.. తప్పులు చేస్తే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛ.. ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. గతంలో వీసీలను విద్యార్థులు ఏళ్ల తరబడి గుర్తు పెట్టుకునే వారని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని సీఎం వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి పెట్టాలని.. విద్యార్థులను గమనిస్తూ అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి సూచించారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## చర్లపల్లి డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణవీణ , కాప్రా :**

చర్లపల్లి డివిజన్ కి అవసరమైన నిధులను వెచ్చించి ఆదర్శ డివిజన్ గా అభివృద్ధి పరుస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి, నేమూరీ మహేష్ గౌడ్,సారా అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ, సారా వినోద్ ముదిరాజ్, తదితరులు చర్లపల్లి డివిజన్ అభివృద్ధి విషయమై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని కలుసుకొని అభ్యర్థించారు.కుషాయిగూడ పోచమ్మ గుడి డిమార్ట్ శివ సాయి నగర్ వాసవి శివ నగర్ ప్రధాన రహదారిలో బాక్స్ డ్రైన్, రోడ్డు నిర్మాణం, చర్లపల్లి స్మశాన వాటిక అభివృద్ధి విషయమై అదేవిధంగా విస్టా ఓమ్స్ లో జంపింగ్ ద్వారా తప్పుగా వచ్చిన లక్షల రూపాయల నీటి బిల్లుల సమస్య విషయమై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.పై విషయాలపై సానుకూలంగా స్పందించిన ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని చర్లపల్లి డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.



## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**చేగుంట తెలంగాణ వీణ నవంబర్ 2**

చేగుంట మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అయిత సంధ్య పరంజ్యోతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. కార్తీక మాసం మొదటి శనివారం రోజున వేద పండితులు ఆలయ పూజారి వాసుదేవా చారి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ అనంతరం ఓడి బియ్యం పోశారు. అయిత పరం జ్యోతి దంపతులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయిత పరంజ్యోతి దంపతులతో పాటు వాసవి మహిళా సభ్యులు నాయకులు పాల్గొన్నారు








## విద్యార్థుల మేస్ చార్జీల పెంపు మంచి పరిణామం - విక్రమ్ గౌడ్

**తెలంగాణవీణ, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ధరల ప్రకారం గురుకుల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని తాము గత 8 ఏళ్లుగా చేస్తున్న పోరాటం నేడు ఫలించిందని విద్యార్థుల మేస్ చార్జీలను ఒకే దఫ 40% పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ తెలిపారు. నేడు హైదరాబాద్లోని మేస్ చార్జీల పెంపును హర్షిస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మిఠాయిలు తినిపించి హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా విక్రమ్ కూడా మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు మెస్ చార్జీల కథ ప్రభుత్వం పెంచకపోవడంతో చాలీచాలని ఆహారంతో సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు పస్తులను చదువుకోవాలి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడదు అన్నారు ధరలు 100% పెరిగిన మిస్ చార్జిలు మాత్రం 20% కూడా పెరగకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం దొరకక అదేవిధంగా చాలీచాలని అరకుర వసతులతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి పాలైనారని దీనితో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడిలో రాస్తారోకలు తరగతులు బహిష్కరణ లాంటి పోరాటాలను ఉద్యమం చేయడం మూలంగా ఇది గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఒకే దప 40% మిస్ చార్జీలు పెంచడం చాలా శు భ పరిణామం అన్నారు అలాగే భవిష్యత్తులో పెరిగిన ధరల ప్రకారం ప్రతిఏటా ఎప్పటికప్పుడు ఉద్యోగుల జీతభత్యాలు పెంచిన విధంగా పెంపుదల చేసి ఎప్పటికప్పుడు బడ్జెట్ను విడుదల చేయాలన్న ఆయన విజ్ఞప్తి చేస్తారు అలాగే కాస్మోటిక్ చాట్ చేసిన కూడా పెంచడం



అభినందనీయం అన్నారు ఇదే సమయంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల లకు సొంత పవలా నిర్మించాలని మౌనిక వసతులు కల్పించి విద్యార్థుల సంక్షేమ కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు: కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగన్న, అయిలి వెంకన్న, నీలకంతేశ్వరరావు, ఇంద్రం రజక, అర్జున్, సుమన్, నరేందర్ మరియు విద్యార్థి యువజన నాయకులు పాల్గొన్నారు.

## ఎం జె కాలనీలో కార్పొరేటర్ సునీత యాదవ్ పాదయాత్ర...

**తెలంగాణవీణ ,మల్కాజ్గిరి...**

కాలనీలోని నెలకొన్న సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు. శనివారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఎం జె కాలనీలో కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యంగా కాలనీలో రోడ్లు, కరెంటు సమస్యలు తమ దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారని తెలిపారు. కాలనీలోని సమస్యలను అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలను పరిష్కారం చేస్తారని కాలనీవాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం జె కాలనీ వాసు వెంకటేష్ గౌడ్, ప్రసాద్ చౌదరి ,అనంతరాం, శాంతారామ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు



## సిసి రోడ్, డ్రైనేజీ పనులు పరిశీలన...

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి..**

జరుగుతున్న సిసి రోడ్, డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం బలరాం నగర్ లో 5 లక్షల వ్యయం తో చెప్పట్టిన సీసీ రోడ్ ప్యాచ్ , డ్రైనేజీ పనులను మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ అధికారులు,,కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు..ఈ సందర్భంగా వర్షపు నీరు నిలవకుండా రోడ్లు,డ్రైనేజీ పైపులు నాణ్యతతో వెయ్యాలని, దీనికి కావాల్సిన తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు.త్వరలోనే ఇతర పైప్ లైన్ పనులు కూడా పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వాటర్ వర్క్స్ ఏ. ఈ నవీన్, జి. హెచ్. ఎం. సి ఏ. ఈ నవీన్, నాగార్జున, రమేష్,మండలి రాధాకృష్ణ యాదవ్,గోపాల్ సింగి, సూరజ్ సింగ్, చైతన్య, సతీష్, స్వామి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## బీసీ కులగణన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

ఆలేరు పట్టణ కేంద్రంలో బీసీ కులగణన పై అవగాహన కార్యక్రమాన్ని డీసీసీ అధ్యక్షుడు అండేం సంజీవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.సమాజంలోని వివిధ కుల సమూహాల మధ్య సంపద మరియు అధికార పంపిణీలో అసమానతలు మరియు అసమతుల్యతలను బహిర్గతం చేయడంలో కుల జన గణన ప్రాముఖ్యత ఉందన్నారు.బీసీ,వివిధ కులాలకు చెందిన ప్రతి కుటుంబం సామాజిక స్థితి, ఆదాయ, సంపద, విద్య, ఉపాది, గృహనిర్మాణం, భూ యాజమాన్యం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి వివిధ అంశాలను మదింపు చేయడం ఈ సమగ్ర సర్వేలక్ష్యమన్నారు.వివిధ కమ్యూనిటీల మధ్య అవకాశాల లభ్యతలో అసమానతలను ఖచ్చితంగా గుర్తించడం, సాక్ష్యాధారిత విధానం మరియు సంక్షేమ చర్యలకు పునాదిని సృష్టించడం దీని లక్ష్యమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంన్నీ ప్రతి నాయకుడు, కార్యకర్త గ్రామ శాఖ అధ్యక్షులు బిఎల్ఎ లు ప్రతి ఒక్కరు కష్టపడి గ్రామంలో ఈ కులగనునకు సహకరించాలని పిలుపునిచ్చారు. దేశ రాజకీయాలను మార్చబోయే గొప్ప కార్యక్రమం ఈ కుల గణన సర్వే అని అన్నారు అలాంటి సర్వే మన రాష్ట్రం నుండి కాంగ్రెస్ పార్టీ ప్రారంభించి దేశానికి దిక్సూచిగా నిలవాలని లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ డిఎన్యులోని సామాజిక న్యాయం ఉందని రోగికి ఎక్స్రే చేస్తే ఏ చికిత్స చేయవచ్చును తెలుస్తుందని అలాగే సమాజానికి ఈ కుటుంబ కుల గణన సర్వే



చేస్తే భారత రాజ్యాంగం అందజేసి ప్రతి ఒక్క హక్కు ప్రతి ఒక్కరికి చేరుతుందని అన్నారు.ఈ సర్వేలో 85,000 మంది ఎన్యూమరేటర్లు పాల్గొంటారని వీరు సుమారు కోటి ఇళ్లకు వెళ్లి ప్రతి వ్యక్తి గురించి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారన్నారు.ప్రతి ఎన్యూమరేటర్ కు 150 గృహాలకు ఒక సెన్సస్ ఎన్యూమరేషన్ బ్లాక్ కేటాయించారని. నవంబర్ మొదటి వారంలో ఇంటింటి సర్వేను ప్రారంభించేందుకు ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి క్షేత్రస్థాయిలో నియమించనున్నారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.



## ఎస్ జి ఏం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడో త్సవాలు..

**తెలంగాణ వీణ /యాదగిరి గుట్ట:**

ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఎస్ జి ఏం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు కీర్తిశేషులు శ్రీమతి ఆలేటి బాలమ్మ మల్లయ్య జ్ఞాపకార్థం నిర్వహించారు.. ఈ క్రీడోత్సవాలలో గెలుపొందిన జట్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు.





## ఆర్టీసి బస్ ఢీకొని సాఫ్ట్వేర్ ఉద్యోగిణి మృతి

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఆర్టీసి బస్సు ఢీకొని ఓ మహిళా సాఫ్ట్వేర్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది.ఓయూ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కరీంనగర్ జిల్లా మంథనికి చెందిన మారుపాక రోహిత(25) సాఫ్ట్వేర్ ఉద్యోగిణి. తార్నాలోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లో తన సోదరీ హర్షిత ఇద్దరూ కలిసి ఉంటున్నారు. %×% ఉదయం 10 గంటల ప్రాంతంలో హైటెక్ సిటీలో ఉద్యోగానికి వెళుతూ తార్నాక నుంచి హబ్సిగూడ వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా తార్నాకలోని స్మార్ట్ బజార్ వద్ద వెనక నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసి బస్ (కూషాయిగూడ డిపోకు చెందిన 3కె, బస్ నెంబర్ ఏపి 28 జెడ్ 4637) రోహిత ద్విచక్ర వాహనాన్ని వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె ఎగిరి బస్ మందు చక్రం క్రింద పడింది. బస్సు టైరు రోహిత తలపై నుంచి వెళ్లడంతో బలమైన గాయాలు, తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా గాంధీ మార్చురీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసి డ్రైవర్ను అదుపులోకి తీసుకుని ఓయూ పీఎస్కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## నూతనంగా చిల్కానగర్ డివిజన్ కి ఏఈ గా పదవి బాధ్యతలు చేపట్టిన వినీత్ ను శాలువాతో సత్కరించిన కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్....**

చిల్కానగర్ డివిజన్ ఏఈ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన వినీత్ రావు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కార్పొరేటర్ కార్యాలయంలో కలవడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఏఈ వినీత్ కి శాలువాతో సత్కరించి బాధ్యతగా పనిచేసుకోవాలని కోరుతూ, వెంటనే వర్కింగ్ ఇన్స్పెక్టర్ కేదార్ తో కలిసి డివిజన్ నాలుగు మూలలు తెలుసుకోవాల్సిందిగా, అదేవిధంగా పెండింగ్లో ఉన్న పనులను కాంట్రాక్టర్ల నంబర్లను, జరుగుతున్న పనులను పర్యవేక్షించాల్సిందిగా కోరడం జరిగింది.గతంలో పనిచేసిన ఏఈ రాజ్ కుమార్ జిహెచ్ఎంసి పనులను సమయానుసారం పూర్తి చేసుకోవడం చాలా అభినందనమని వారి పని తీరుని కొత్తగా వచ్చిన ఏఈ వినీత్ కి తెలుపుతూ అలాగే పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కాకుండా జగన్ పాల్గొన్నారు.




## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య విమాన గోపురం బంగారు తాపడం కోసం భారీ విరాళం..

**తెలంగాణ వీణ /యాదగిరిగుట్ట:**

యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయ దివ్య విమాన గోపురం బంగారు తాపడం కోసం భక్తులు విరాళాల వెల్లువ.సికింద్రాబాద్ మారెడ్ పల్లి వాస్తవ్యులు వెలుగపల్లి వామనరావు సునిత దంపతులు ఒక లక్ష రూపాయలు,ఉప్పల్ చెందిన ప్రభు స్రవంతి దంపతులు ఒక లక్ష రూపాయల చెక్కును ఆలయ ఈఓ భాస్కరరావు కు అందజేశారు.





## విదేశాల నుండి తిరిగి స్వదేశం కు వస్తున్న ఎం ఎల్ ఏ కు స్వాగతం పలికిన ఆలేరు నియోజక వర్గ సభ్యులు.

**తెలంగాణ వీణ /యాదగిరి గుట్ట:**

విదేశాలకు వెల్లి తిరిగి స్వదేశానికి వచ్చిన ఆలేరు ఎం ఎల్ ఏ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ఘన స్వాగతం పలికిన ఆలేరు నియోజకవర్గ నాయకులు మరియు యాదగిరిగుట్ట పట్టణ నాయకులు కార్యకర్తలు అభిమానులు






## కార్తీక మాసం సందర్భంగా యాదగిరి గుట్ట గుండ్ల పల్లి గ్రామం శివాలయం లో ఆకాశ దీపోత్సవం

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

గుండ్లపల్లి శివాలయంలో కార్తీక మాసం ప్రతి రోజు సాయంత్రం ఆకాశ దీపం పెట్టడం భక్తులు అందరూ గుడికి వచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు








## కార్తీక మాసం ఆరంభం కార్తీక మాసంలో విశేషాలు

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

ఉసిరి చెట్టుని దాత్రి వృక్షం అమలక వృక్షం అని కూడా అంటారు అందుకే ఈ వనభోజనానికి దాత్రి భోజనం అని పేరు కూడా ఉంది రాత్రి వృక్షాల నీడన ఇతర వృక్షాలు వృ క్షాల నడుమ అరటి ఆకుల్లో గాని పనస ఆకుల్లో గాని భుజిస్తే అశ్వమేధ యాగఫలం సిద్ధిస్తుందని పురాణాల వచనం సూతమహర్షి మునులందరి తో కూడి నైమిశారణ్యంలో కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు కింద వనభోజనాలను చేసినట్లు కార్తీక పురాణంలో వర్ణించబడింది శ్రీకృష్ణ భగవానుడు తన సోదరుడు బలరాముడుతోను తోటి గోప పాలకులతోనూ కలిసి ఉసిరి మొదలైన మహా వృక్షాలు నీడన యమునా నది తీరాన బృందావనంలో అత్యంత ఆనందంగా వనభోజనాలను చేశాడని భాగవతంలో వర్ణించబడింది కార్తీక మాసంలో వనభోజనాలకు ఉసిరి చెట్టుకు మధ్య కూడా ధర్మ సంబంధమైన ఆరోగ్యం సంబంధమైన కారణాలు ఉన్నాయి. పెద్దలు చెబుతున్నారు ప్రకారం కార్తీకమాసంలో వనభోజనాలు తప్పనిసరిగా చేయాలి. అది కూడా ఉసిరి వనంలో లేదా చెట్టు కింద వన బోజనాలు చేయాలి. ఉసిరి చెట్టు, మారెడు చెట్టు ఉన్న చోట వన భోజనాలు చేస్తే మరీ మంచిది.... పుణ్యప్రదం ఇంకా ఆరోగ్యం కూడా వనం లో భోజనం చేయడం వలన ఆయా వృక్షాల మీదుగా వచ్చే గాలి శరీర ఆరోగ్యానికి ఎంతో ఉపయుక్త మని ఆయుర్వేద వైద్య విధానంలో చెప్పారు. ఉసిరి చెట్టు కింద శ్రీ వం వశీ విష్ణు వునం ఉసిరికాయలతో దీపారాధన చేసే వారిని చూడటానికి యమునికి కూడా శక్తి చాలదట ఉసిరి చెట్టు మీద ఈ కార్తీకమాసంలో నారాయణడు ఉంటాడని అందుకని ఆ చెట్టుని ధాత్రి నారాయణుడుగా భావించి పూజ చేయాలని శాస్త్రాల్లో చెప్పారు





# ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం...

## మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ ,వీణ, ,మల్కాజ్గిరి..**

ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు  ఓ వరం లాంటిదని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.శనివారం వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన ఐదుగురు అనారోగ్యంతో బాధపడుతూ సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం పద్మకు 15,500 రూ, శ్రీనివాస్ కు 60,000 రూ , హిమబిందుకు 42,000 రూ, రత్న మాణిక్యంబ కు 32,500 రూ, మాధవన్ కు 60,000 రూపాయల, చెక్కులను  శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి  తన క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వినాయక నగర్ డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# సురవరం ప్రతాపరెడ్డితెలుగు విశ్వవిద్యాలయం వీసీ గా నియమితులైన... ప్రొ. నిత్యానందరావుని కలిసి సన్మానించిన ఓయూ జాక్ చైర్మన్ కోత్తపల్లి తిరుపతి

**తెలంగాణ వీణ/ఓయూ:**

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వీసీ గా నియమితులైన ప్రొ. నిత్యానందరరావుని ఓయూ జేఏసీ చైర్మన్ కోత్తపల్లి తిరుపతి కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సాలువాతో సత్కరించారు. అనంతరం కోత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంను అకడమిక్, పరిశోధన మరియు  అభివృద్ధిపరంగా ముందుకు తీసుకు పోవడంలో వీసీ నిత్యానందరావు ఎప్పుడూ ముందంజలో ఉంటారని అన్నారు. ఆధునిక సమాజంలో పెరుగుతున్న సాంకేతికను ఉన్నత విద్య లో ప్రోత్సహించి మంచి ఫలితాలు రాబడుతారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించదానికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రఘురాం, రంజిత్, శ్రీనివాస్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు

## నెల రోజులపాటు గర్భాలయ దర్శనాల నిలిపివేత

**శ్రీశైలం,నవంబర్2(తెలంగాణవీణ):**

అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం నుంచి డిసెంబర్ 1 వరకు కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నారు. ఆధ్యాత్మికంగా దివ్యమైనదిగా భావించే ఈ మాసంలో మల్లికార్జున స్వామివారి దర్శనానికి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈనేపథ్యంలో నెల రోజులపాటు గర్భాలయ దర్శనాల ను అధికారులు నిలిపివేశారు. అదేవిధంగా శని, ఆది, సోమవారాల్లో మలన్న స్పర్శదర్శనాన్ని కూడా బంద్ చేశారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనాలు యధావిధిగా కొనసాగుతాయి. కార్తికమాసంలో దీపాలు వెలిగించడాన్ని భక్తులు శుభప్రదంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో ఆలయ ఉత్తర మాఢ వీధుల్లో మట్టి దీపాలు వెలిగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కార్తీకమాస పర్వదినాలు, సెలవు రోజులలో భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. కావున భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీక మాసమంతా కూడా గర్భాలయ ఆర్జిత అభిషేకాలను పూర్తిగా నిలిపివేశారు. అలాగే కార్తీకమాస రద్దీ రోజులలో అనగా శని, ఆది, సోమ వారాలు శుద్ధ ఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలిపివేశారు. ఈ రద్దీ రోజుల్లో



సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలిపివేశారు. కార్తీకమాసంలో ఉచిత స్పర్శదర్శనం తాత్కాలికంగా రద్దు చేశారు. సాధారణ రోజుల్లో రోజుకు మూడు విడతలుగా స్పర్శదర్శనం, మూడు విడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకాలకు అవకాశం కల్పించబడుతుంది. కాగా భక్తులు స్పర్శదర్శనం టికెట్లను, ఆర్జిత అభిషేకాల టికెట్లను ఆన్లైన్లో మాత్రమే పొందవలసి ఉంటుంది. ఇప్పటికే నవంబర్ నెల

టికెట్ల కోటాను దేవస్థానం వెబ్సైట్లో అందుబాటులో ఉంచడం జరిగింది. టికెట్ల లభ్యతను బట్టి ప్రారంభ సమయానికి కంటే ఒక గంట ముందు వరకు కూడా భక్తులు ఆన్లైన్ ద్వారా టికెట్లను పొందే అవకాశం కల్పించబడింది. టికెట్లను వెబ్సైట్ ద్వారా పొందవచ్చు లేదా మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని కూడా టికెట్లు పొందవచ్చు.ంది.

# కులగణనకు భారీగా కసరత్తు

## సమగ్ర వివరాలు సేకరణ దిశగా అడుగులు- ప్రజలు సహకరిస్తే సజావుగా సర్వే

**హైదరాబాద్,నవంబర్2(తెలంగాణవీణ):**

నవంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బిసి కులగణన సర్వే ఈనెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే 85 వేల మంది ఎన్యూమరేటర్లు ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించనున్నారు. ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ను ప్రభుత్వం నియమించింది. ఇక గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు సైతం ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులను కూడా ఈ సర్వేకు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాల వేళలు అయిపోయిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు ప్రతిరోజు 5 నుంచి 7 ఇళ్లను సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే సర్వే జరిగే ప్రతి గ్రామంలో ముందుగా డప్పు చాటింపు వేయించాలని, సర్వే నిర్వహించే సమయంలో కలెక్టర్లు క్షేత్రస్థాయిలో తిరిగి తనిఖీలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబద్ పరిధిలో 21 వేల మంది ఎన్యుమరేటర్లను ప్రభుత్వం వినియోగించుకుంటుంది.రాష్ట్రంలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కూడా స్పష్టం చేశారు. ఈ కులగణన సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు సమాచారం నమోదు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కులగణన సర్వే సందర్భంగా కులం పేరు తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కులగణన బృహత్తర కార్యక్రమమని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.  నాటి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ ఉందో తెలియదని అన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో ఆ దేవుడికే తెలుసునన్నారు. అయితే ఆనాటి వివరాలు తెలియవని అంటే సరిపోదు. అవి ఏమయ్యాయో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. సర్వేలో కేవలం బిసి జనాభా గురించి కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అన్ని వివరాలు సేకరిస్తే మంచిది. ఈ గణన ద్వారా బీసీలతో పాటు అన్ని కులాల జనాభా లెక్కలు, వారి ఆర్థిక స్థితిగతులు తెలుస్తాయి. సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి. 80వేల నుంచి 90వేల మంది ఎన్యుమరేటర్లు జనగణనలో పాల్గొంటారు. ఎవరూ దీన్ని రాజకీయం చేయొద్దు. అపోహలు, ఆటంకాలు సృష్టించడం మంచిది కాదని నిరంజన్ అన్నారు. సర్వేకు వచ్చే సిబ్బందికి సమగ్రమైన వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది.  ఈ కులగణన అనేది ఎక్స్ రే మాత్రమే కాదని.. హెల్త్ చెకప్ లాంటిందని కూడా సీఎం రేవంత్ అభివర్ణించారు. అందువల్ల అసమగ్రతకు తావు లేకుండా సాగాల్సి ఉంటుంది.

# కేరళ ఎక్స్ప్రెస్ ఢీకొని..-రైల్వే ట్రాక్పై పనిచేస్తున్న నలుగురు దుర్మరణం

**తిరువనంతపురం,నవంబర్2(తెలంగాణవీణ:**

కేరళ ఎక్స్ప్రెస్ ఢీకొని నలుగురు పారిశుధ్య కార్మికులు మృతి చెందారు. శనివారం(నవంబర్ 2) మధ్యాహ్నం 3:30 సమయంలో షోరనూర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులు షోరనూర్ వంతెన సమీపంలోని రైల్వే ట్రాక్పై చెత్తను తొలగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సిబ్బంది ట్రాక్కి ఇరువైపులా చెత్తను తొలగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. శుభ్రపరుస్తున్న  ట్రాక్పైనే రైలు వెళ్తుందని వారు ఊహించలేదని, ట్రైన్ వేగంగా దూసుకురావడంతో తప్పించుకోలేకపోయారని వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. వీరిని తమిళనాడులోని సేలంకు చెందినవారిగా గుర్తించారు. ఈ ఘటనలో ముగ్గురి మృతదేహాలు లభ్యం కాగా, నాలుగో వ్యక్తి మృతదేహం నదిలో పడిపోయింది. దాన్ని వెలికితీసేందుకు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు






# నిజామాబాద్ జిల్లాలో దట్టమైన పొగమంచు

## పలు జిల్లాల్లోనూ పొగమంచు ఆవరింపు

**నిజామాబాద్,నవంబర్2(తెలంగాణవీణ):**

నిజామాబాద్ జిల్లాలో దట్టమైన పొగమంచు ఆవరించింది. వేకువ జామున భారీగా పొగమంచు కురవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇందూరు పట్టణంలో కనుచూపుమేరలో పొగ మంచు నెలకొంది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో వాహనదారులు లైట్లు వేసుకొని ముందుకు సాగారు. చలితో ప్రజలు వణికిపోయారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో కూడా పొగమంచు భారీగా గురిసింది. జిల్లాలోని జన్నారం, దండేపల్లి మండలాల్లో పొగమంచు అలముకున్నది. వికారాబాద్ జిల్లాలోనూ పొంగమంచు ఆవరించింది. శనివారం ఉదయం వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి కొండల పరిసరాలను మంచు దుప్పటి కమ్మేసింది. పొగమంచు ప్రభావంతో పరిసరాలు స్పష్టంగా కన్పించని పరిస్థితి నెలకొంది. ఉదయం పూట జనం ఇళ్లనుంచి బయటకు రావడం లేదు. వికారాబాద్ జిల్లాలో పొగమంచు కమ్ముకుంది. ఉదయం ఏడున్నర గంటలైనా రోడ్డు కనిపించని పరిస్థితి నెలకొంది. రోడ్డు కనిపించకపోవడంతో వాహనదారుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లైట్లు వేసుకొని మరి ప్రయాణం చేయాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. అనంతగిరి కొండల్లో చూపరులను మంచు ఆకట్టుకుంటుంది. అనంతగిరి కొండల్లో అడవులు అరకు అందాలను తలపిస్తున్నాయని ప్రజలు అన్నారు.ఉదయం తొమ్మిదింటి వరకూ పొగమంచు కమ్ముకుంటోంది. గాలిలో తేమశాతం పెరగడంతో ఉదయం వేళల్లో వికారాబాద్ జిల్లాలోని చాలా గ్రామాల్లో పొగమంచు కమ్ముకుంటోంది. తెల్లవారుజామున 5గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు గ్రామాలతో పాటు రహదారులను మంచు తెరలు కమ్మేస్తున్నాయి.అలర్జీ, ఆస్తమా, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, బీపీ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. చలి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఉన్ని దుస్తులు వినియోగించాలని వైద్యులు సలహాలు ఇస్తున్నారు.

# రాష్ట్రంలో క్రమంగా పెరుగుతున్న చలి

**హైదరాబాద్,నవంబర్2(తెలంగాణవీణ):**

తెలంగాణలో క్రమంగా చలి ప్రభావం మొదలైంది. దీపావళికే తీవ్ర చలి ఉండాల్సి ఉండగా కొంత ఆలస్యంగా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. ఇలా చలి తీవ్రతను పెంచుతున్నాయి. చలి ప్రభావంతో జనం గజగజ వణుకుతున్నారు. ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతుండటంతో చలి తీవ్రత పెరుగుదలకు కారణమైంది. సాయంత్రం ఆరు గంటలు అయ్యిందంటే ప్రజలు చలికి ఇళ్ల తలుపులు మూసుకుంటున్నారు. మళ్లీ ఉదయం ఎనిమిది గంటలు అయితేగానీ తలుపులు తీయడం లేదు. అప్పటి వరకు రోడ్లు కూడా నిర్మానుష్యంగా మారుతున్నాయి. చలి తీవ్రతకు చిన్నపిల్లలు, వృద్ధులు, బస్టాండ్లు, రహదారులపై యాచకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే జనం, పాల వ్యాపారులు, పేపర్ బాయ్స్, మునిసిపల్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనులు, అవసరాల రీత్యా తెల్లవారుజామున ద్విచక్ర వాహనాలపై తిరిగేవారు అవస్థలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చలిమంటలు కాచుకుంటున్నారు. సంక్రాంతి, శివరాత్రి ముగిసేవరకు చలి తీవ్రత తీవ్రంగా ఉండనుంది.

# ప్రైవేట్ పాఠశాలలో బాలుడు అనుమానాస్పద మృతి

**సంగారెడ్డి,నవంబర్2(తెలంగాణవీణ):**

జహీరాబాద్‌లోని ప్రైవేట్ పాఠశాలలో ఓ బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పాఠశాల వసతి గృహంలో బాలుడి (12) మృతదేహాన్ని గుర్తించారు. అతడి తల, పెదవులు, కనుబొమ్మలపై గాయాలున్నాయి. హాస్టల్‌లోని మంచంపై నుంచి పడి మృతి చెందాడని పాఠశాల యాజమాన్యం చెబుతోంది. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి మృతిపై తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనల్లో విద్యార్థి సంఘాలు కూడా పాల్గొన్నాయి.

# స్కూల్‌పై తెగిపడ్డ హైటెన్షన్ వైర్లు ఆందోళనకు దిగిన స్థానికులు

**హైదరాబాద్,నవంబర్2(తెలంగాణవీణ):**

ఖైరతాబాద్‌లోని శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎల్లారెడ్డిగూడెంలో హై టెన్షన్ కరెంటు వైర్లు ప్రభుత్వ స్కూల్‌పై తెగిపడ్డాయి. వైర్లు పడిన స్థలంలో విద్యార్థులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో జనవాసాల మధ్య నుంచి 34 కెవి హై టెన్షన్ లైన్ తొలగించాలని స్థానికులు ధర్నాకు దిగారు. శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు స్థానికులు ఆందోళన చేపట్టారు.

# దేశవ్యాప్తంగా కులగణన జరగాల్సిందే

కాంగ్రెస్ దీనికి కట్టుబడి ఉంది
- కులగణనపై సలహాలు, సూచనలు తీసుకుంటం
- సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్
- కులగణన కారక్రమం కోసం 5న రాహుల్ రాక
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్,నవంబర్2(తెలంగాణవీణ:**



దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్నది తమ పార్టీ నిర్ణయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. నవంబర్ 5న బోయినపల్లిలోని మహాత్మా గాంధీ ఐడియాలాజీ సెంటర్‌లో కులగణనపై సలహాలు, సూచనల కోసం నిర్వహించే కార్యక్రమంలో కాంగ్రెస్?అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్?ఖర్గే పాల్గొంటారని పేర్కొన్నారు. కులగణన పక్రియకు సంబంధించిన వివరాలు తెలుసుకుంటారని చెప్పారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. 'సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల నమ్మకానికి అనుగుణంగా మేం ప్రజా పాలన అందిస్తున్నం. బీజేపీలో మహేశ్వర్ రెడ్డికి గౌరవం లేదు. ఆయనకు అక్కడ కనీసం సీటు కూడా లేదు. కిషన్ రెడ్డికి, మహేశ్వర్ రెడ్డికి పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటుందని అంటారు. పక్క పార్టీల గురించి మేం మాట్లాడం. కాంగ్రెస్ లో ఉన్న ప్రజాస్వామ్యం.. స్వేచ్ఛ వేరే పార్టీలో ఉండదు. ప్రధాని మోదీ ఇస్తానన్న సంక్షేమ పథకాలు.. ఉద్యోగాలు ఏవి..? సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్. పీసీసీ తరుపున అన్ని పార్టీలను పిలిచి ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించి సలహాలు తీసుకుంటాం. కుల గణన సర్వే ఎక్కడ బ్రేక్ లేకుండా జరగాలి అనేదే ప్రభుత్వం ఆలోచన. కేసీఆర్ కి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు.

# కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం

## ఐదు, పదేళ్లకోమారు గణన అవసరం- ఎంపి గడ్డం వంశీకృష్ణ స్పష్టీకరణ

**మంచిర్యాల,నవంబర్2(తెలంగాణవీణ:**

కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ప్రతి ఐదు, పదేండ్లకోసారి జనాభా, కుల గణన చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై వివిధ కుల సంఘాల నాయకులతో సమీక్ష నిర్వహించారు.

ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. 'రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టడం సంతోషకరం. ఆయా సామాజిక వర్గాల జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. తద్వారా బడుగు, బలహీన వర్గాలకు సమాన న్యాయం చేకూరుతుంది. రాష్ట్రంలో గత పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇయ్యలే. కులగణన కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తే తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా మారుతుంది' అని తెలిపారు. కులగణన అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంచిర్యాల వెళ్తున్న ఎంపీ వంశీకృష్ణ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్?బీ గెస్ట్ హౌజ్ లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్?తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఎంపీని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపీ కులగణనపై మీడియాతో మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలని కులగణన చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే కుల గణన చేపట్టిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఖ్యాతి గడించనుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల వారు అత్యున్నత స్థాయికి వెళ్లడానికి కుల గణన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు.



# ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకోవాలి

## వివాదంలో ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలు

**శ్రీరీనగర్,నవంబర్2(తెలంగాణవీణ:**



నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు, జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా వివాదంలో చిక్కుకున్నారు. ఉగ్రవాదుల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఉగ్రవాదులను అంతమొందించడానికి బదులుగా ప్రాణాలతో పట్టుకోవాలని ఆయన సూచించడం పెను దుమారం రేపింది. ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకుంటే బుద్గామ్?లో జరిగిన కాల్పుల వెనుక ఉన్న మాస్టర్ మైండ్‌ను కనిపెట్టొచ్చని ఆయన సూచించారు. జమ్మూ కశ్మీర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగా ఈ ఉగ్ర కాల్పులు జరిగాయేమోనని అనుమానంగా ఉందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వలస కార్మికులపై జరిగిన ఈ కాల్పుల ఘటనపై విచారణ జరపాలని, టెర్రరిస్టులను ప్రాణాలతో పట్టుకుంటే ఈ ఉగ్రదాడుల వెనుక ఎవరున్నారో విచారణ జరిపి తెలుసుకోవచ్చని ఆయన చెప్పుకొచ్చారు. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ఏదైనా ఏజెన్సీ ఈ కుయుక్తులకు పాల్పడుతుందేమోననే కోణంలో తామూ విచారణ చేస్తామని ఫరూక్ అబ్దుల్లా తెలిపారు. జమ్ము కశ్మీర్ లోని బుద్గామ్ జిల్లాలో యూపీకి చెందిన ఇద్దరు వలస కార్మికులు ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన సంగతి తెలిసిందే. కశ్మీర్ వ్యాలీలో అమాయకులైన వలస కార్మికులపై గత రెండు వారాల్లో నాలుగు సార్లు ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. జమ్మూకాశ్మీర్?లోని గందర్ బాల్ జిల్లా గగాంగిర్ వద్ద టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు చనిపోయిన ఘటన ఉగ్రమూకల దుశ్చర్యకు అద్దం పట్టింది. మృతుల్లో ఒక డాక్టర్, ఐదుగురు వలస కార్మికులు ఉన్నారు. గుండ్ ప్రాంతంలో సొరంగాన్ని నిర్మించే పనిలో కార్మికులు ఉండగా టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. ఈ అటాక్?లో ఇద్దరు స్పాట్?లోనే చనిపోగా, మరో ఐదుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.










తెలంగాణ వీణ

03 ఆదివారం నవంబర్ 2024

# క్రీడలు



# అంపైర్లతో వాగ్వాదానికి దిగిన సర్ఫరాజ్ ఖాన్



టీమిండియా యువ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ చేసిన పని వల్ల కెప్టెన్ రోహిత్ శర్మ ఆవేశానికి లోనయ్యాడు. అంపైర్లతో చిన్నపాటి వాగ్వాదానికి దిగాడు. అయితే, సర్ఫరాజ్‌ను సమర్థించే క్రమంలో ఆరంభంలో కాస్త దూకుడు ప్రదర్శించిన రోహిత్.. తర్వాత చల్లబడ్డాడు. ప్రత్యర్థి జట్టు బ్యాటర్‌తో మాట్లాడి వివాదం సద్దుమణిగేలా చేశాడు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా భారత జట్టు స్వదేశంలో న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌లు ఆడుతోంది. బెంగళూరు, పుణెలలో జరిగిన తొలి రెండు టెస్టుల్లో పర్యాటక కివీస్ జట్టు రోహిత్ సేనకు ఊహించని షాకిచ్చింది. రెండింటిలోనూ ఘన విజయం సాధించి 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. తద్వారా పన్నెండేళ్ల తర్వాత సొంతగడ్డపై టీమిండియాకు టెస్టు సిరీస్‌లో ఓటమిని రుచిచూపించింది. ఫలితంగా అవమానభారంతో కుంగిపోయిన టీమిండియా ముంబైలో జరుగుతున్న మూడో టెస్టులో గెలుపొంది.. పరువు నిలుపుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం మొదలైన మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ తొలుత బౌలింగ్ చేసింది.ఆరంభంలోనే పేసర్ ఆకాశ్ దీప్ డెవాన్ కాన్వే(4) వికెట్ తీసి బ్రేక్ ఇవ్వగా.. స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ మరో ఓపెనర్, కెప్టెన్ టామ్ లాథమ్(28), స్టార్ బ్యాటర్ రచిన్ రవీంద్ర(5)ను పెవిలియన్‌కు పంపాడు. ఈ క్రమంలో వన్‌డౌన్ బ్యాటర్ విల్ యంగ్(71), డారిల్ మిచెల్(82) బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడారు. ఇద్దరూ సూపర్ హాఫ్ సెంచరీలతో రాణించి.. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 235 పరుగుల మెరుగైన స్కోరు సాధించేలా చేశారు. అయితే, ఈ జోడీని విడగొట్టేందుకు భారత బౌలర్లు శ్రమించాల్సి వచ్చిన వేళ సర్ఫరాజ్ ఖాన్ స్లెడ్జింగ్‌కు పాల్పడ్డాడు. కివీస్ ఇన్నింగ్స్‌లో 32 ఓవర్‌కు ముందు బౌలర్ బంతిని రిలీజ్ చేసే సమయంలో షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సర్ఫరాజ్.. బ్యాటర్‌కు మరీ దగ్గరగా వచ్చి ఏదో మాట్లాడుతున్నట్లు కనిపించాడు. అప్పుడు క్రీజులో ఉన్న డారిల్ మిచెల్ సర్ఫరాజ్ వల్ల తన ఏకాగ్రత దెబ్బతింటుందని ఫీల్డ్ అంపైర్లకు ఫిర్యాదు చేసినట్లు కనిపించింది. ఈ క్రమంలో అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ సర్ఫరాజ్‌తో పాటు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను పిలిచి.. మాటలు తగ్గించాలని సూచించాడు. దీంతో అసహనానికి లోనైన రోహిత్ అంపైర్‌తో కాసేపు వాదించాడు. ఆ తర్వాత మిచెల్ దగ్గరకు వెళ్లి ఏదో మాట్లాడాడు. దీంతో మిచెల్ సైతం రోహిత్ వ్యాఖ్యలతో అంగీకరించినట్లుగా తిరిగి తన బ్యాటింగ్ పొజిషన్‌కు వెళ్లిపోయాడు. దీంతో వివాదం సద్దుమణిగింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా శుక్రవారం నాటి తొలి రోజు ఆట ముగిసే సరికి టీమిండియా నాలుగు వికెట్లు కోల్పోయి 86 పరుగులే చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో కివీస్ కంటే ఇంకా 149 పరుగులు వెనుకబడి ఉంది.



## యూఏఈ చేతిలో ఓడిన టీమిండియా

హాంకాంగ్ సిక్స్ టోర్నమెంట్‌లో భారత్, యూఏఈ మధ్య ఉత్తేజకరమైన మ్యాచ్ జరిగింది. అయితే, మ్యాచ్ లో టీమిండియా 1 పరుగు తేడాతో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్‌లో, యూఏఈ 6 ఓవర్లలో 130 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా టీమిండియా 6 ఓవర్లలో 129 పరుగులు మాత్రమే చేయగలిగింది. దాంతో ఒక పరుగుతో మ్యాచ్‌ను కోల్పోయింది. యూఏఈపై టీమిండియా కెప్టెన్ రాబిన్ ఉతప్ప 10 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 430 స్ట్రైక్ రేట్‌తో 43 పరుగులతో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతనితో పాటు స్టువర్ట్ బిన్నీ కూడా 11 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 400 స్ట్రైక్ రేట్‌తో 44 పరుగులు చేశాడు. టీమిండియా విజయానికి చివరి ఓవర్‌లో 32 పరుగులు కావాలి. ఈ సమయంలో బిన్నీ 4 సిక్సర్లు, 1 ఫోర్ కొట్టాడు. అయితే, అదృష్టం చివరి బంతికి టీమిండియా వైపు అనుకూలంగా లేదు. చివరి బంతికి బిన్నీ రనౌట్ కావడంతో టీమిండియా 1 పరుగుతో మ్యాచ్‌లో ఓడిపోయింది. ఇక యూఏఈ తరఫున ఖలీద్ ఖాన్, జహూర్ ఖాన్ లు బ్యాట్ తో రెచ్చిపోయారు. ఓపెనర్ ఖలీద్ 10 బంతుల్లో ఒక ఫోర్, 6 సిక్సర్ల సాయంతో 42 పరుగులు చేయగా.. జహూర్ ఖాన్ 11 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 37 పరుగులు చేశాడు. ఈ భారీ ఇన్నింగ్స్‌ల ఆధారంగా టీమిండియా జరిగిన మ్యాచ్‌లో యూఏఈ 6 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసి ఒక పరుగు తేడాతో విజయం సాధించింది. స్టువర్ట్ బిన్నీ 2 ఓవర్లలో 31 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు.



## చరిత్ర సృష్టించిన రిషభ్ పంత్!

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ రిషభ్ పంత్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే న్యూజిలాండ్‌పై అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ నమోదు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌తో ముంబై వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో రిషభ్ పంత్ 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ క్రమంలో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ రికార్డ్‌ను రిషభ్ పంత్ అధిగమించాడు. ఇదే టెస్ట్ సిరీస్‌లో పుణె వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ 41 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. తాజాగా పంత్ 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసి అతన్ని అధిగమించాడు. పంత్ హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లతో పాటు రెండు భారీ సిక్సర్లు ఉండటం విశేషం. అజాజ్ పటేల్ వేసిన 28వ ఓవర్‌లో క్రీజులో డ్యాన్స్ చేస్తూ బౌలర్ తలపై నుంచి బాదిన భారీ సిక్స్ ఈ ఇన్నింగ్స్‌కే హైలైట్‌గా నిలిచింది. రిషభ్ పంత్‌కు తోడుగా శుభ్‌మన్ గిల్ కూడా హాఫ్ సెంచరీ సాధించడంతో టీమిండియా నిలకడగా ఆడుతోంది. 86/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన టీమిండియా టీ బ్రేక్ సమయానికి 33 ఓవర్లలో 4 వికెట్లకు 163 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్ 65 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే 45 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అతని లైఫ్ లభించింది. గ్లేన్ ఫిలిప్స్ వేసిన 27వ ఓవర్‌లో తొలి బంతిని భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోవాలని శుభ్‌మన్ గిల్ భావించాడు. కానీ బ్యాట్‌కు సరిగ్గా తగలని బంతి గాల్లోకి లేచింది. ఈ హై క్యాచ్‌ను న్యూజిలాండ్ సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్ చాప్‌మన్ నేలపాలు చేశాడు. దాంతో శుభ్‌మన్‌గిల్‌తో పాటు టీమిండియా ఊపిరి పీల్చుకుంది. మరోవైపు గ్లేన్ ఫిలిప్స్ నెత్తిని పట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 235 పరుగులకు ఆలౌటైంది. విల్ యంగ్(138 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71), డారిల్ మిచెల్(129 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(5/65), వాషింగ్టన్ సుందర్(4/81) న్యూజిలాండ్ పతనాన్ని శాసించగా.. ఆకాశ్‌దీప్ ఓ వికెట్ తీసాడు.

## తన లైఫ్‌లో ఇలాంటిది చూస్తానని అనుకోలేదు

### ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా



టీమిండియాను ఓడించడం అంత ఈజీ కాదు. ప్రస్తుతం మూడు ఫార్మాట్లలోనూ మన జట్టు హవా నడుస్తోంది. మనతో మ్యాచ్ అంటే బడా టీమ్స్ కూడా భయపడుతున్నాయి. మెన్ ఇన్ బ్లూ ఆడిన ప్రతి చోట అదరగొడుతోంది. భారత్‌ను ఓడించడం చాలా కష్టంగా మారుతోంది. ఇంక సొంతగడ్డ మీద మన జట్టుకు తిరుగులేదనే చెప్పాలి. ఇక్కడ మ్యాచ్‌లు ఉంటే భారత ప్లేయర్లు పులుల్లా చెలరేగి ఆడతారు. అందునా టెస్టుల్లో అయితే ఎదురొచ్చిన ప్రతి జట్టును చిత్తుగా ఓడించి పంపుతారు. కానీ న్యూజిలాండ్‌తో సిరీస్‌లో అంతా తారుమారైంది. మూడు టెస్టుల సిరీస్‌ను ఇప్పటికే 0-2తో కోల్పోయిన రోహిత్ సేన.. ఆఖరి టెస్టులోనూ వెనుకంజలో ఉంది. దీనిపై సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రియాక్ట్ అయ్యాడు. సొంతగడ్డ మీద భారత్ సిరీస్ ఓడుతుందని ఎప్పుడూ అనుకోలేదన్నాడు జడేజా. ఇది తాను ఊహించలేదని, అంతా తారుమారైందన్నాడు. తన లైఫ్‌లో ఇలాంటిది చూస్తానని అనుకోలేదన్నాడు. తాను టీమిండియాకు ఆడినన్ని రోజులు సొంతగడ్డపై టెస్టుల్లో సిరీస్ ఓటమి రాదని అనుకున్నానని.. కానీ ఇప్పుడు పరాభవం ఎదురైందన్నాడు. హోం సిరీస్‌ల్లో అజేయంగా ఉన్నామని.. వరుసగా 18 సిరీస్‌లు గెలిచామన్నాడు. కానీ ఎట్టకేలకు ఓటమి రుచి చూడక తప్పలేదన్నాడు జడ్డూ. భారీ అంచనాల నడుమ బరిలోకి దిగి సిరీస్ ఓడటం తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందన్నాడీ స్పిన్ ఆల్‌రౌండర్.తొలి రెండు టెస్టుల్లో ఓటమితో బాధలో ఉన్న జడేజా ఆఖరి మ్యాచ్‌లో భారత్ విజయం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఈ మ్యాచ్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌లో 22 ఓవర్లలో 65 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడతను. అతడితో పాటు యంగ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ (4/81) రాణించడంతో కివీస్‌ను 235 పరుగులకు కట్టడి చేసింది రోహిత్ సేన. అయితే ఆ తర్వాత మన బ్యాటర్లు చేతులెత్తేశారు.

## రిషబ్ పంత్ ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఎందుకు విడిచాడు?

ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ రిషబ్ పంత్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలో ఓ ఇంట్రస్టింగ్ న్యూస్ బయటికొచ్చింది. ఫ్రాంచైజీ పంత్‌ను విడుదల చేయడంతో 2020 ఫైనలిస్టలతో పంత్ తొమ్మిదేళ్ల అనుబంధం ముగిసింది. కాగా.. ఢిల్లీ జట్టు రిటెన్షన్ లిస్ట్‌లో అక్షర్ పటేల్ మొదటి ఎంపికగా ఉన్నారు. అయితే.. సహ-యజమాని జీహెంఆర్ గ్రూప్ తీసుకున్న నిర్ణయాలపై పంత్ అసంతృప్తిగా ఉన్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. జీహెంఆర్ గ్రూప్ తదుపరి రెండేళ్లపాటు ఫ్రాంచైజీని నిర్వహిస్తుంది. జీహెంఆర్ గ్రూప్ ఇటీవల కోచింగ్ సిబ్బందిలో కూడా మార్పులు చేసింది. హేమాంగ్ బదానీని హెడ్ కోచ్‌గా, వేణుగోపాల్ రావును జట్టు డైరెక్టర్‌గా నియమించాలనే నిర్ణయంపై పంత్ అసంతృప్తిగా ఉన్నారు. అంతే కాకుండా.. జీఎంఆర్ గ్రూప్ తన స్వేచ్ఛను అడ్డుకోవడంపై కూడా పంత్ అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో.. పంత్ నుంచి కెప్టెన్సీని తప్పించి అక్షర్ పటేల్‌కు అప్పగించాలని ఢిల్లీ క్యాపిటల్స్ ఆలోచిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. 2016 మెగా వేలంలో పంత్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో చేరాడు. గత రెండు మెగా వేలంలో అతడిని రిలీజ్ చేయలేదు. గత మెగా వేలంలో పంత్ ఫ్రాంచైజీతో వేలం టేబుల్ వద్ద కూర్చుని నిర్ణయాలు తీసుకోవడం కనిపించింది. కాగా.. గ్రూప్, గ్రూప్ మధ్య ఢిల్లీ క్యాపిటల్స్ 50-50 శాతం వాటాను కలిగి ఉంది. ప్రతి గ్రూప్ రెండు సంవత్సరాల పాటు ఫ్రాంచైజీని నడుపుతుంది. 2025, 2026 ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ గ్రూప్ కింద ఉంటుంది.. ఆ గ్రూప్ దర్శకత్వంలో ఆడుతుంది.జీఎంఆర్ గ్రూప్ నిర్ణయం కారణంగా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు రికీ పాంటింగ్‌ను హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పించింది. పాంటింగ్ ఏడేళ్లపాటు జట్టుకు ప్రధాన కోచ్‌గా పని చేశారు. అంతేకాకుండా.. టీమిండియా డైరెక్టర్‌గా ఉన్న వెటరన్ క్రికెటర్ సౌరవ్ గంగూలీని కూడా తొలగించారు. ఈ మార్పులు పంత్‌ను అసంతృప్తికి గురి చేశాయి.. దీంతో వేలంలో వేరే ఫ్రాంచైజీకి ఆడాలని నిర్ణయించుకున్నాడు. కాగా.. రిషబ్ పంత్ ఈ ఏడాది టీమిండియాకు టీ20 ప్రపంచ కప్‌ను గెలిపించిన

## రెండో రోజు పట్టు బిగించిన టీమిండియా

### రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే పరిమితమైన కివీస్

భారత్-న్యూజిలాండ్ మధ్య మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో చివరి మ్యాచ్ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరుగుతోంది. రెండో రోజు టీమిండియా పట్టు బిగించింది. కివీస్‌ను రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే పరిమితం చేసింది. ఈ రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 171/9 పరుగులు చేసింది. న్యూజిలాండ్ 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. ప్రస్తుతం క్రీజులో అజాజ్ పటేల్ 7 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ లో 235 పరుగులు చేసింది. ఆ తర్వాత.. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులు చేసి.. 28 పరుగుల ఆధిక్యం రాబట్టుకుంది. కాగా.. న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో రవీంద్ర జడేజా, ఆర్ అశ్విన్ స్పిన్ మాయాజాలంతో కివీస్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు. దీంతో.. పరుగులు రాబట్టలేకపోయారు. న్యూజిలాండ్ బ్యాటింగ్‌లో విల్ యంగ్ (51) పరుగులతో రాణించాడు. టామ్ లాథమ్ 1, డెవాన్ కాన్వే 22, రచిన్ రవీంద్ర 4, డారిల్ మిచెల్ 21, టామ్ బ్లండెల్ 4, గ్లెన్ ఫిలిప్ 26, ఇష్ సోధీ 8, మాట్ హెన్రీ 10 పరుగులు చేసి ఔట్ అయ్యారు. భారత్ బౌలర్లలో జడేజా 4 వికెట్లు, అశ్విన్ 3 వికెట్లు తీశారు. ఆకాశ్‌దీప్, వాషింగ్టన్ సుందర్‌లకు చెరో వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు రెండో రోజు మొదటి సెషన్ ను బాగానే ఆడింది. ముఖ్యంగా రిషబ్ పంత్ ఎదురు దాడి చేయడంతో ఈ మాత్రం స్కోర్ అయినా టీమిండియా చేయగలిగిందని చెప్పవచ్చు. అయితే రెండో రోజు రెండో సెషన్‌లో భారత బ్యాట్స్‌మెన్లు తమ లయను నిలబెట్టుకోలేకపోయారు.

## అందుకే అతనికి క్యారమ్ బాల్ వేసాను: అశ్విన్



పిచ్ భిన్నంగా ఉండటంతోనే క్యారమ్ బాల్‌తో న్యూజిలాండ్ బ్యాటర్ గ్లేన్ ఫిలిప్స్‌కు చెక్ పెట్టానని టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. న్యూజిలాండ్‌తో ముంబై వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో అశ్విన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. బౌలింగ్‌లో మూడు వికెట్లు తీయడంతో పాటు స్టన్నింగ్ క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.ల అశ్విన్‌కు తోడుగా జడేజా 4 వికెట్లతో చెలరేగడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్లకు 171 పరుగులు చేసింది. ప్రస్తుతం న్యూజిలాండ్ 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. అశ్విన్ బౌలింగ్‌లో గ్లేన్ ఫిలిప్స్ రెండు భారీ సిక్స్‌లు బాది.. అతని క్యారమ్ బాల్‌కు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రెండో రోజు ఆట అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన అశ్విన్.. క్యారమ్ బాల్ వేయడానికి గల కారణాన్ని వివరించాడు. 'పిచ్ చాలా భిన్నంగా ఉంది. ఓవైపు ఫ్లాట్‌గా ఉంటే మరోవైపు బౌలింగ్‌కు అనుకూలంగా ఉంది. ముఖ్యంగా డ్రెస్సింగ్ రూమ్ సైడ్ నుంచి బౌలింగ్ చేస్తున్నప్పుడు బంతి ఈజీగా బ్యాట్‌పైకి వెళ్తోంది. బౌన్స్ ఏ మాత్రం లేదు. దాంతోనే మరోసైడ్‌ను ఎక్కువగా ఉపయోగించుకున్నాను. బ్యాటర్లు కూడా ఈ విషయాన్ని గుర్తించి నాపై ఎదురుదాడికి దిగారు. దాంతోనే నేను విభిన్నంగా బౌలింగ్ చేయాలనుకొని క్యారమ్ బాల్ వేసాను. ఇక డారిల్ మిచెల్ క్యాచ్‌ను ఎలాగైన పట్టాలనే కసితో ప్రయత్నించాను. ముందుగా ఆ క్యాచ్ వదిలేస్తానేమోనని అనుకున్నా. కానీ బంతికి దగ్గరగా వెళ్లినప్పుడు క్యాచ్ పట్టగలననే విశ్వాసం కలిగింది. నా పెద్ద చేతులు కూడా ఈ క్యాచ్ పట్టేందుకు సహకరించాయి. మా ముందు ఉన్న టార్గెట్ పెద్దదేం కాదు. మరో రెండు మూడు పరుగులకు న్యూజిలాండ్‌ను ఆలౌట్ చేయాలి. ఈ ఇన్నింగ్స్‌లో ఎన్ని పరుగులు కట్టడి చేస్తే మాకు అంత మంచిది. అయితే ఈ లక్ష్యాన్ని ఛేధించడం అంత సులువు కాదు. మేం మెరుగ్గా బ్యాటింగ్ చేయాలి. ముంబై పిచ్‌లో నేను మరింత వేగాన్ని, బౌన్స్‌ను అంచనా వేసాను. కానీ ఈ పిచ్ మరి స్లోగా ఉంది. ఇది సాధారణ ముంబై తరహా పిచ్ కాదు. చాలా నెమ్మదిగా ఉంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

**స్టన్నింగ్ క్యాచ్‌తో మలుపు తిప్పిన అశ్విన్..** టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కళ్లు చెదిరే క్యాచ్‌తో ఔరా అనిపించాడు. న్యూజిలాండ్‌తో ముంబై వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో బౌండరీ లైన్ వద్ద వెనక్కి పరుగెత్తి అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. రెండో రోజు ఆట.. న్యూజిలాండ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ క్యాచ్‌తో అశ్విన్.. కీలక భాగస్వామ్యానికి తెరదించాడు. 28 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ భారత బౌలర్ల ధాటికి 44 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది.

# రాక్షసుడిలా ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. రాజా సాబ్, స్పిరిట్, హను రాఘవపూడి సినిమా, సలార్ 2, కల్కి 2 ఇలా ఐదు సినిమాల భారీ లైనప్ తో ప్రభాస్ 2026 చివరి వరకు ఎవరికీ కొత్తగా చిక్కేలా కనిపించడం లేదు. మరోవైపు చిన్న సినిమాతో పాన్ ఇండియా వైడ్‌గా సూపర్ సక్సెస్ సాధించిన ఓ డైరెక్టర్ ఇప్పుడు ఆ సినిమాకి సీక్వెల్ సిద్ధం చేసుకుంటున్నాడు. ఆ తర్వాత ఈ డైరెక్టర్ ప్రభాస్‌ని ఒక నెగిటివ్ షేడ్‌లో చుపించాలనుకుంటున్నాడట. ఇంతకీ ఆ డైరెక్టర్ ఎవరంటే.. 'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా సక్సెస్ అందుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ. ప్రస్తుతం 'జై హనుమాన్' తో పాటు 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'లో పలు సినిమాలు చేస్తున్నాడు. గతంలో ప్రశాంత్ వర్మ 'బ్రహ్మ రాక్షస' పేరుతో ఒక స్క్రిప్ట్ రాసుకొని ఒక బాలీవుడ్ హీరోకి నేరేట్ చేశాడు. కానీ.. ఆ సినిమా ఆరంభంలోనే ఆగిపోయింది. ఇదే స్క్రిప్ట్ తో ప్రశాంత్.. ప్రభాస్ ని కాంటాక్ట్ అయినట్లు సమాచారం. దీనికి ప్రభాస్ కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అన్ని సవ్యంగా జరిగితే 2027లో ఈ ప్రాజెక్ట్ ప్రారంభమయ్యే ఛాన్స్ ఉంది. ఇక ట్రూ పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ 'హనుమాన్' తర్వాత మోస్ట్ ఎవైటెడ్ సీక్వెల్ 'జై హనుమాన్' కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌తో చేతులు కలిపారు. ఈ ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్‌లో నేషనల్ అవార్డ్ విన్నర్ రిషబ్ శెట్టి లీడ్ రోల్ పోషించనున్నారు. ఈ కొలాబరేషన్‌లో 'జై హనుమాన్' స్వరూపమే మారిపోయింది. ఇక 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి ఈ సినిమాలో హనుమంతుడిగా చేస్తున్నట్లుగా ఇప్పటికే వార్తలు లీకయ్యాయి. మేకర్స్ దీవాళి స్పెషల్‌గా హనుమంతుడి పాత్రతో కూడిన ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. హనుమంతుడిగా మొదటి నుండి వినిపిస్తున్న రిషబ్ శెట్టినే ఫైనల్ చేశారు. 'కాంతార' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపుని, నేషనల్ అవార్డుని సొంతం చేసుకున్న రిషబ్ శెట్టి రాకతో ఈ సినిమాపై అంచనాలు డబుల్ కాదు ట్రిబుల్ అయ్యాయని చెప్పొచ్చు.



# తండేల్‌పై నో క్వారిటీ

అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా డైరెక్టర్ చందు మొండేటి తెరకెక్కిస్తున్న చిత్రం 'తండేల్'. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఈ సినిమా రిలీజ్ హాట్ టాపిక్ గా మారింది. క్రిస్మస్ లేదా సంక్రాంతి బరిలో దిగుతుంది అనుకున్న ఈ సినిమా రిలీజ్‌పై మేకర్స్ క్లారిటీ ఇవ్వలేకపోతున్నారు. హీరో నాగ చైతన్య, డైరెక్టర్ చందు మొండేటి వేరువేరు వేడుకలో భిన్నమైన కామెంట్స్ చేయడంతో రిలీజ్‌పై మరింత సస్పెన్స్ ఏర్పడింది. ఈ క్రమంలోనే ఒక ప్రెస్ మీట్ నిర్వహించి సినిమా రిలీజ్ పై క్లారిటీ ఇద్దాం అనుకున్నారు మేకర్స్. అయితే ఇప్పుడు ఆ ప్రెస్‌మీట్ డేట్ కూడా ఆలస్యం కానున్నట్లు తెలుస్తుంది. ఇంతకీ తండేల్ విషయంలో జరిగిందేంటంటే..అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మిస్తున్న ఈ సినిమా క్రిస్మస్ లేదా సంక్రాంతి సందర్భంగా రిలీజ్ కావాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు మేకర్స్ దీనిపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ఇటీవల జరిగిన 'క' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాగ చైతన్య మాట్లాడుతూ.. రిలీజ్ విషయాన్నీ నిర్మాతలపైకి తోసేశాడు. ఇక రీసెంట్‌గా జరిగిన ఈవెంట్‌లో డైరెక్టర్ చందు మొండేటి మాట్లాడుతూ.. ఈ మూవీ జనవరికి సిద్ధమవుతుంది. కానీ.. సంక్రాంతి బరిలో ఉన్న వెంకటేష్ సినిమాతో పోటీ ఎందుకని చైతూ డ్రాప్ అయినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏర్పడిన కన్ఫ్యూజన్ క్లియర్ చేసేందుకు నవంబర్ 2న ప్రెస్ మీట్ నిర్వహిస్తామని మేకర్స్ తెలిపారు. అయితే ఈ ప్రెస్ మీట్ కూడా మరో రెండు రోజులు వాయిదా పడినట్లు సమాచారం. దీంతో తండేల్ రిలీజ్ విషయంలో ఎం జరుగుతుందని అక్కినేని అభిమానులు కంగారు పడుతున్నారు. మరోవైపు.. నాగ చైతన్య, శోభిత ధూళిపాళ్ల పెళ్లి తర్వాత ఈ సినిమా రిలీజ్ అయ్యే ఛాన్సెస్ ఉన్నాయంటూ టాక్ వినిపిస్తుంది. ఆగష్టులో ఎంగేజ్‌మెంట్ చేసుకున్న ఈ జంట పెళ్లి పనులు షూరూ అయ్యాయి. డిసెంబర్ ప్రథమార్థంలో పెళ్లి జరగనున్నట్లు

తెలుస్తోంది. నాగ చైతన్య తన 'కస్టడీ' సినిమాతో ప్రేక్షకులని ఆకట్టుకోలేకపోయాడు. గతంలో ఆయన చేసిన సినిమాలతో పర్వాలేదని


పించిన.. ఒక స్ట్రాంగ్ మూవీతో టాలీవుడ్‌లో స్టార్ ఇంపాక్ట్ చూపించాలని ఎన్నో రోజుల నుండి ప్రయత్ని స్తున్నాడు. ఈ నేపథ్యంలోనే కార్తికేయ -2 సినిమాతో నేషనల్ వైడ్ ఆడియెన్స్‌ని కట్టిపడేసిన డైరెక్టర్ చందు మొండేటితో ఈ సినిమా ప్లాన్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా





# పోస్టర్ ఎడిట్‌పై మృణాల్ ఠాకూర్ మండిపాటు

'ది ఫ్యామిలీ స్టార్' సినిమా పోస్టర్‌ను ఎడిట్ చేసిన ఓ నెటిజన్‌పై హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మండిపడ్డారు. అతను చేసిన పని ఏమాత్రం నచ్చలేదన్నారు. ఇంతకీ నెటిజన్ ఏం చేశాడంటే.. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సౌఖిన్ అనే వ్యక్తి ఇన్‌స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేశాడు. గత ఏడాది దీపావళికి సంబంధించిన 'ది ఫ్యామిలీ స్టార్' పోస్టర్‌ను అతడు ఎడిట్ చేశాడు. విజయ్ దేవరకొండ స్థానంలో తన ఫొటోని పెట్టి.. మృణాల్‌తో కలిసి టపాసులు కాలుస్తున్నట్లు క్రియేట్ చేశాడు. "దీపావళి ఫొటో ఎడిటింగ్.. బాలీవుడ్ నటి ఫొటోషూట్" అని పేర్కొన్నాడు. ఇది కాస్త మృణాల్ కంట పడింది. దీనిని చూసి ఆమె అసహనానికి గురయ్యారు. వెంటనే ఆ పోస్ట్‌కు రిప్లై ఇచ్చారు. "బ్రదర్.. మీకు మీరే ఎందుకు తప్పుడు భరోసా ఇచ్చుకుంటున్నారు? మీరు చేసిన పని బాగుందనుకుంటున్నారా? ఇది ఏమాత్రం బాలేదు" అని తెలిపారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ అతడు చేసిన పనిని తప్పుబడుతున్నారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన చిత్రం ' ది ఫ్యామిలీ స్టార్'. పరశురామ్ దర్శకత్వం వహించారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మించారు. ఎన్నో అంచనాల మధ్య ఈ ఏడాది ఏప్రిల్ 5న ఈ సినిమా విడుదలైంది. అయితే ఆశించిన ఫలితం అందుకోలేకపోయింది. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ బాలీవుడ్‌లో వరుస చిత్రాలు చేస్తున్నారు. 'పూజా మేరీ జాన్', 'హై జవానీ తో ఇష్క్ హోనా హై', 'సన్ ఆఫ్ సర్దార్ 2', 'తుమ్ హీ హో' వంటి చిత్రాల్లో ఆమె నటిస్తున్నారు.



# ఆ బెదిరింపులు నిజమే..!

అండర్ వరల్డ్ డాన్ దావుద్ ఇబ్రహీంని ఉద్దేశించి బాలీవుడ్ హీరో సల్మాన్‌ఖాన్ మాజీ ప్రేయసి సోమీ అలీమాట్లాడారు. అండర్‌వరల్డ్ నుంచి సల్మాన్‌కు గతంలో బెదిరింపులు వచ్చాయని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు. "నేను బాలీవుడ్‌లో వర్క్ చేసిన సమయంలో దావుద్ ఇబ్రహీం, చోటా షకీల్ గురించి చాలామంది నటీనటులు మాట్లాడుకోవడం విన్నాను. వీరిలో ఎవరూ ప్రత్యక్షంగా మాట్లాడుకునేవారు కాదు. 'అండర్ వరల్డ్' అని కోడ్ లాంగ్వేజ్‌లో మాట్లాడుకునేవారు. సల్మాన్‌తో కలిసి గ్యాలెక్సీ నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఓసారి అండర్‌వరల్డ్ నుంచి బెదిరింపు కాల్ వచ్చింది. ఫోన్ ఎవరు చేశారో తెలియదు కానీ.. అతడు మాత్రం బెదిరింపులకు పాల్పడ్డాడు. 'సల్మాన్‌కు చెప్పు.. ఆయన ప్రియురాలిని మేము కిడ్నాప్ చేయనున్నామని" అన్నారు. అతడి మాటలతో నాకెంతో భయం కలిగింది. వెంటనే ఆ విషయాన్ని సల్మాన్‌కు చెప్పాను. ఆయన కూడా కంగారుపడ్డారు. పరిస్థితులు చక్కబడేలా చేశారు. ఆ ఫోన్ చేసిన వ్యక్తి ఎవరో తెలుసుకుందామని ఎన్నోసార్లు ప్రయత్నించా. సల్మాన్‌నూ అడిగా. 'ఈ విషయాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది' అని ఆయన చెప్పారు" అని సోమీ అలీ తెలిపారు. సోమీ అలీ బాలీవుడ్‌లో 'ఆందోళన్', 'మాఫియా' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. సల్మాన్‌ఖాన్ – సోమీ అలీ ప్రధాన పాత్రల్లో గతంలో ఓ చిత్రాన్ని ప్రకటించారు. చిత్రీకరణ దశలో ఉండగానే ఈ సినిమా ఆగిపోయింది. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే సోమీ – సల్మాన్ ప్రేమలో పడినట్లు అప్పట్లో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ విషయంపై ఓ సందర్భంలో సోమీ స్పందిస్తూ 'సల్మాన్ అంటే నాకెంతో ఇష్టం. సల్మాన్‌కు నా ప్రేమను తెలియజేశా' అని చెప్పారు. కారణాలు తెలీదు కానీ వీరిద్దరూ కొన్నాళ్లకు దూరమయ్యారు.

# జగపతిబాబు ఆ సినిమాకు రెమ్యునేషన్ తీసుకోలేదు

టాలీవుడ్ సీనియర్ నటుడు జగపతిబాబుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. తన నిర్మాణంలో వచ్చిన ఒక సినిమాకు అసలు డబ్బులు తీసుకోకుండా నటించినట్లు తెలిపాడు. ప్రకాశ్‌రాజ్, త్రిష ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ఆకాశమంతా. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై దిల్ రాజు నిర్మించగా.. రాధ మోహన్ దర్శకత్వం వహించాడు. తండ్రికూతుళ్ల సెంటిమెంట్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం 2008లో విడుదలై మంచి



విజయాన్ని అందుకుంది. అయితే రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దిల్ రాజు ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. ఈ సినిమాకు జగపతిబాబు రెమ్యూనరేషన్ తీసుకోలేదని వెల్లడించాడు. ఈ మూవీ టైంలో ఒక పాత్ర ఉంది చేస్తారా అని జగపతిబాబును సంప్రదించాం.. అయితే ఈ పాత్ర నచ్చడంతో మూవీ ఒకే చెప్పాడు. అనంతరం రెమ్యూనరేషన్ టాపిక్ వస్తే.. ఫ్రీగా చేస్తాను అన్నాడు. దీంతో మేం అందరం షాక్ అయ్యాం. అయితే జగపతిబాబు మాట్లాడుతూ.. నాకు వేతనం వద్దు రాజు.. మంచి చిత్రంలో భాగం అవుతున్న అది చాలు అన్నాడు. దీంతో నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి అంటూ రాజు చెప్పుకోచ్చాడు.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written